
చిలుకూరు బాలాజీ ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుంటున్న భక్తులు


చేవెళ్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న పూజారులు

# ముక్కోటి దండాలు

- అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు
- ఉత్తర ద్వార దర్శనంతో పునీతమైన భక్తజనం
- దేవతామూర్తులకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు
- వేకువ జాము నుంచే భక్తులతో కిటకిటలాడిన వైష్టవ ఆలయాలు
- గోవింద నామస్మరణతో మార్మోగిన దేవాలయాలు
- కీర్తనలు, భజనలతో ఆధ్యాత్మిక ఆనందం

విష్ణుమూర్తికి ప్రీతిదాయకమైన ధనుర్మాస ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సర్వపాపహరణం జరిగి కోటి పుణ్యఫలం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వైష్టవ ఆలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. గంటల తరబడి క్యూలో నిల్చుని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. వైష్ణవాలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. స్వామివారికి కీర్తనలు, భజనలు చేసి భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ


చిలుకూరు బాలాజీ ఆలయంలో..


కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామంలో స్వామివారిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు


షాద్‌నగర్ పట్టణంలోని ఆలయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు


కొడంగల్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వరాలయంలో..


అనంతగిరిలో..


అనంతగిరిలో భక్తుల సందడి




చిలుకూరు బాలాజీ ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు


చేవెళ్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు